e-Book

డా॥తలతోటి పృథ్వీరాజ్ సంపాదకత్వంలో

వెన్నెల రాత్రి



INDIAN HAIKU CLUB

Faith Home, Sai Colony, Kotturu Panchayathi Road
ANAKAPALLI-531001, Visakhapatnam Dist.
Andhra Pradesh., . INDIA.
e-mail:talathotiprithviraj@gmail.com WhatsApp : 9963299452,
www.litt.in www.talathoti.in http://indianhaikuclub.blogspot.com

కవుల హైకూలకు దారి

	పేజీలు
అంకితం	03
ముందుమాట	04-06
డా॥తలతోటి పృథ్వీరాజ్	07
శ్రీనాగాస్త్ర	08
బి.గంగా ప్రసాద్	09
జి.రంగబాబు	10
పి.అమరజ్యోతి	11
ఈవేమన	12
డా॥వేదుల శ్రీరామశర్మ (శిరీష)	13
కేతవరపు రాజశ్రీ	14
కిలపర్తి దాలినాయుడు	15
బోజంకి వెంకటరవి	16
సాదనాల వేంకటస్వామినాయుడు	17
గుండంపాటి విజయసారథి	18
జనాబ్ యం.డి.జడ్.ఎ.ఖాన్	19
పి.వి.రమణారావు	20
బొబ్బిలి జోసెఫ్	21
ఎస్.ఆర్.పృథ్వి	22
బండి ప్రసాదరావు	23
అరవింద్ ఘోష్ దబ్బీరు	24

ముఖచిత్రం,

చివరిపేజీ డిజైనింగ్

మరియు

డి.టి.పి.

డా॥తలతోటి పథ్వీరాజ్

అంకితం

ఇండియన్ హైకూ క్లబ్ మహారాజ పోషకులు,

వితరణ శీలి, "విశాఖరత్న" బిరుదాంకితులు

కీ.శే. శ్రీ బి.వి.బంగార్రాజుగారికి

ఈ "వెన్నెల రాత్రి" అంకితం

ఇండియన్ హైకూ క్లబ్
#6-5, 6th Street, Sarada Nagar,
Anakapalle-531001. Visakhapatnam(Dist),
A.P., India. Cell:9963299452
Web: www.indianhaikuclub.org
e-mail: indianhaikuclub@gmail.com

డా॥తలతోటి పృథ్విరాజ్

వాపూ కాదు; బలుపూ కాదు...

' హైకూ తాత్విక సౌందర్య ఆరాధన '

హైకూ బౌద్ధతాత్త్విక చింతన. హైకూ ఓ ప్రాకృతిక కవితా చిత్రం. మతతాత్త్విక నేపథ్యంతో జీవంపోసుకున్న కవితా ప్రక్రియలు కొన్ని ఉన్నాయి. అటువంటి వాటిలో శివలీలలకు సంబంధించిన సాహిత్యమైన ద్విపద కవితా ప్రక్రియ ఒకటైతే...ఆధునిక సాహిత్యంగా పరిచయమైన హైకూ కవిత్వం మరొకటి. ఇలా మరికొన్ని.

ఇండియన్ హైకూ క్లబ్ ఇప్పటి వరకు మూడు హైకూ సంకలనాలను తీసుకురావడం జరిగింది. "నెలవంక"మొదటి సంకలనం కాగా, "సంబోధి" రెండవ సంకలనం. మూడవదిగా జాతీయ స్థాయిలో "అరటి కుటీరం" అనే సంకలనాన్ని తీసుకువచ్చాం.

తెలుగు సాహిత్యంలో హైకూ సాహితీ ప్రక్రియది ప్రత్యేక స్థానం. వచన కవిత్వం రాసేవారు మొదలుకొని కలం పట్టి హైకూతోనే కవిత్వ రచన ఆరంభించిన ఔత్సాహిక కవులవరకు అనేకులను ఆకర్షించిన జపనీయుల కవితా ప్రక్రియ హైకూ అనడంలో ఎటువంటి సందేహం లేదు!. ఏ ప్రక్రియలోనూ, ఏ దేశ సాహిత్యంలోనూ వచ్చిన సాహిత్యమంతా అద్భుతం అని చెప్పడానికి లేదు. గట్టిగింజలే పోగులో చేరతాయి. పసలేని తాలుగింజల్లాంటి కవిత్వం గాలికి కొట్టుకుపోతుంది. సాటి రచయిత, లేదా కవి చేసిన రచనల్లోని నచ్చిన సాహిత్యాన్ని వేదికలపై పదిమందితో చెప్పి ప్రోత్సహించేవాళ్ళు ఎందరున్నారు?. ప్రక్కవాడి కవిత్వంగూర్చి గొప్పగాచెబితే (ఉన్నది ఉన్నట్లు) ఎక్కడ ఎదిగిపోతాడోనని, ఎక్కడోవాడి అంతంత మాత్రపు కవిత్వాన్ని సైతం మెచ్చుకోడానికి వెనుకాడని కువిమర్శకులు, కవులు లేకపోలేదు. అనేక కార్యక్రమాల నిర్వాహకునిగా నేను ఈతరహా వ్యక్తులను బోలెడుమందిని చూశాను.

చాలామంది కవులు, రచయితల విచిత్రమైన తత్త్వం ఏమిటంటే తన కవిత్వమే ఉత్తమమైనదిగా, మిగతా వారి కవిత్వం కవిత్వమే కాదనట్లుగా తేల్చిపారేస్తారు. తాను అనుసరించే ప్రక్రియే సిసలైన ప్రక్రియగా, మిగతా ప్రక్రియలు కుక్కమూతి పింజలుగా వేదికలపై, పత్రికల్లో ఏకిపారేస్తారు. మరికొందరున్నారు. "మూడు పాదాల్లో ఏంచేబుతారండి" అని ఒకడంటే..."నాలుగు పాదాల్లో ఏం చెబుతాడండీ!" అని మరొకడు. ఇలా గజాల్నిబట్టి ప్రక్రియల సామర్థ్యాన్ని లెక్కగట్టే 'గజాలా'లు ఉన్నారు. పరిధికి తగ్గట్టే కవి భావుకత ఉంటుంది. పాఠకుడు అంతవరకే ఆస్వాదిస్తాడు. ఆస్వాదించాలి! దీర్ఘకవితలో ఉన్నంత భావుకత-విస్తృతి ఒకే ఒక వచన కవితలో ఉండాలి,కావాలి,రావాలంటే ఎలా? అలాగని వందల పాదాలుగల దీర్ఘకవితా సంపుటాలుగా వచ్చినవన్నీ పాఠకులచేత ఆహా...ఓహో... అనిపించాయా? లేదే!. కవితా ప్రక్రియ పరిధిని బట్టి భావ వ్యక్తీకరణ, విస్తృతి ఉంటుంది. అంతకుమించి ఎక్కువ లఘుకవితా ప్రక్రియలనుండి ఆశించకూడదు. కువిమర్శకుల వాదనను బట్టి

వందల పేజీల నవలలన్నీ అద్భుత రచనలని మనందరం ఒప్పుకోవాల్సి ఉంటుంది. ఒక సాహిత్య ప్రక్రియ నిడివినిబట్టి విమర్శచేసే కువిమర్శకుల మాటలను బట్టి నాలుగు పాదాలుగల శతక పద్యాలు కూడా పనికి రానివేగా? లేదా ఛందస్సు ఉంది గనుక గొప్పవంటారా? అలాంటప్పుడు సంప్రదాయ కవిత్వంముందు వచనకవితలు పసలేని కవితలేనని వచనకవిత్వపుట్టుక ప్రారంభంలో విభేదించిన పద్యకవుల వాదనను మనందరం సమర్థించాల్సి ఉంటుంది కదా!. విమర్శ హేతుబద్ధంగా ఉండాలి!. అబద్ధంగా కాదు!!.

కవిత్వాన్ని కవిత్వ దృష్టితో చదవడం అలవాటుచేసుకున్నప్పుడు కవిత్వంగా వచ్చిన దానిలో కవిత్వం ఉందో లేదో తెలుస్తుంది. కొన్ని ప్రక్రియలపై కొందరు ఏర్పరచుకున్న దురభిప్రాయ దృష్టితోనే కవిత్వాన్ని చదవడం ప్రారంభిస్తే ఆ రచనలోని భావుకతను వారు ఏమి అర్థంచేసుకునే ప్రయత్నం చేస్తారు?. తన రచనలను తప్పించి అందరి రచనలపై తానో పేద్ద సాహిత్య విమర్శకుడిలా ఫీలయ్యేవారు చాలామంది ఉన్నారు.

అనేకమంది కవులు పుట్టారు, గిట్టారు. అనేక కవితా ప్రక్రియలు వెలిశాయి,వెలిగాయి. ఆగిపోయినవి ఆగిపోగా నేటికీ అనుసరింపబడేవి అనుసరింపబడుతున్నాయి. వెర్రితలలు వేసే ధోరణులు ప్రతీ సాహిత్యంలోనూ, ప్రపంచ సాహిత్యంలోనూ మనం చూడవచ్చు. ఒకపాదంలో హైకూ చెప్పినవారున్నారు, రెండుపాదాలలోనూ, నాలుగు పాదాలలోనూ హైకూను చెప్పిన పాశ్చాత్యులు ఉన్నారు. వారినిచూసి వారిలాగే పాదనియమాన్ని అనుసరించిన తెలుగువారూ ఉన్నారు. పరిశీలించి ఉదహరించగలిగితే ఇలా అన్ని ప్రక్రియలో సాహిత్య లక్షణాలను, ఆయా ప్రక్రియల లక్షణాలను అతిక్రమించినవారు ఉన్నారు.

కొందరన్నట్లు... ప్రక్రియకు ఆద్యులైపోవాలనే లక్ష్యంతోనే కొందరు కొన్ని ప్రక్రియను రూపొందించారనే అనుకుందాం!. పనిగట్టుకుని ఆ ప్రక్రియను ప్రోత్సహించుకుంటూ ఆ ప్రక్రియను బ్రతికించుకుంటున్నారని అనుకుందాం!. అలా వారు ఎంతకాలం ఆ ప్రక్రియను బ్రతికించుకోగలుగుతారు? వారు బ్రతికినంత కాలందాకేగదా! ఆ తర్వాత ఆ ప్రక్రియ కాలపరీక్షలో నెగ్గినప్పుడే ఆ ప్రక్రియ ఆతని తదనంతరం సజీవ స్రవంతిలా అనుసరించే కవులతో సాగిపోగలదనేది సత్యం!

పొట్టైనా-పొడుగైనా, గద్యమైనా-పద్యమైనా, వచనమైనా,రచన ఏదైనా కవి భావుకతను ఆస్వాదించండి. మంచిదనిపించినపుడు పదిమందితో ఆ కవిత్వాన్ని గూర్చి మాట్లాడండి. అనేక కార్యక్రమాలద్వారా, ఇండియన్ హైకూ క్లబ్ వేదికగా ఇన్నాళ్ళూ నేను చేసింది ఇదే. నిజంగా అందరిచేత బలవంతంగా హైకూలను రాయించాలనే ఆలోచనే ఇండియన్ హైకూ క్లబ్‌కు ఉంటే ఈపాటికి పదుల సంఖ్యలో హైకూ సంకలనాలు వెలువడి ఉండేవి. అన్నప్రాసననాడే వాడు ఆవకాయ తినాలన్నట్లు కవిత్వరచన చేసేవారు ప్రారంభంనుండే అద్భుత కవిత్వాన్ని సృష్టించలని కోరుకోవడం అత్యాశే! ప్రోత్సహిస్తేనే కదా, కలం పట్టుకుని నాలుగు అక్షరాలు రాయగలిగేది. రాయగా రాయగా రచనలో రాణించేది!

గొప్పకవులుగా చెప్పబడే , చెప్పుకునే ఏ కవి కవితాసంపుటినైనా ఒకదానిని ముందుపెట్టుకుని మంచికవితలను ఎంపికచేయడం మొదలుపెడితే ఏభై కవితలకుగాను 15శాతం కవితలే చాలా బాగున్నాయి, బాగున్నాయి అనిపించే కోవలోకి వస్తాయి. మిగతావాటిలో ఫర్వాలేదు అనిపించేవే ఎక్కువ ఉంటాయి. పుస్తకాన్ని ముద్రించే కవికీ ఆ విషయం తెలుసు. మరి తెలిసికూడా ఎందుకు ఆ కవి అంతంత మాత్రంగా ఉన్న ఆ కవితలతో ఆ సంపుటివేశాడు? ఆణిముత్యాల్లాంటి ఆ ఏడెనిమిది కవితలతోనే పుస్తకం వెయ్యొచ్చుకదా అని మనం అనలేము కదా? పుస్తక ప్రచురణ సమయాన రాసిన కవిత్వ ఎంపికలో ఇదో సూత్రమైపోయింది.

ఒకో కవికున్న స్థాయిలాగే పాఠకులకూ స్థాయి ఉంటుంది. విస్తృతమైన సాహిత్యాన్ని చదివిన పాఠకుడు అంత త్వరగా ఒక కవి వ్యక్తీకరించిన భావుకతకు సంతృప్తిచెందదు, ముగ్ధుడు కాడు. కారణం...ఫలాన కవి ఇదే విషయాన్ని అలా వర్ణించాడు. ఇలా చెప్పాడు. దానితో పోలిస్తే ఇదేమంత గొప్పగా చెప్పలేదనుకుంటాడు. ఇప్పుడిప్పుడే సాహిత్యాన్ని చదివే అలవాటుచేసుకునే పాఠకుడు సాదాసీదాగా కవిచెప్పిన భావాన్నికూడా గొప్పదిగా భావిస్తాడు. పాఠకుడిగా ఆయన చదివిన సాహిత్యం తక్కువ గనుక. అంతేకాదు; ఒకోసారి మరో కవి భావుకతను ఆ కవి కాపీకొట్టినా, అనుకరించినా పసిగట్టలేడు. కనుక రాసేవాడికే కాదు; పాఠకుడికీ స్థాయి ఉంటుంది. కనుక మన కవిత్వాన్ని ఏ స్థాయివాడు గుర్తించాడన్నది ముఖ్యం.

ఇక సాహిత్యంలో కవులు-రచయితలేకాదు. సాహితీ విమర్శకుల తీరుకూడా ఆశ్రిత పక్షపాతమే. ఇలా ఏకరువుపెడితే సాహిత్యరాజకీయాలు చాలానే ఉన్నాయి. సాహిత్య ముఠాలు, ఇచ్చి-పుచ్చుకోవడాలు ఇలా ఎన్నో...ఎన్నెన్నో...!

నిజానికి ఈ-హైకూ సంపుటి ఎప్పుడో వెలువడాలి. చాలా రోజుల క్రితం ఈ-హైకూ సంపుటానికి రచనలను ఆహ్వానించాం. ఎంపికలో జాప్యం కొంతైతే...ఇంకొందరి కవితల్నికూడా స్వీకరించి ప్రచురిద్దామనే ఆలోచనతో ఇలా ఇన్నాళ్ళు సమయంపట్టింది. పుస్తకానికి, కంటికి,చేతి స్పర్శకు ఉన్న అనుబంధం-అనుభూతి గొప్పదే అయినప్పటికీ ఆరూపంలో పుస్తకంగా కవిత్వం రూపుతొడుక్కోవాలంటే వేల రూపాయలు వెచ్చించాలి. కాని ఇప్పుడున్న సాంకేతిక పరిజ్ఞానాన్నిబట్టి పెద్ద ఖర్చులేకుండా సులువుగా చిటికెలో ప్రపంచంలో ఏమూలలో ఉన్నా పాఠకుని కళ్ళముందు ప్రత్యక్షం కాగలిగేవి ఈ-బుక్స్. సాహిత్యాన్ని ఆస్వాదించడానికి ఈ సాంకేతికత కవికీ-పాఠకుడి మధ్య అవరోధంగా ఏమీ నిలువదు. ఫోన్‌లోమాట్లాడినదానికి, ఎదురెదురుగా నిల్చుని మాట్లాడుకున్న దానికి ఉన్న అనుభూతిలాంటి తేడాతప్పించి.

ఇకనుంచి ఇండియన్ హైకూ క్లబ్ ఈ-బుక్స్‌పై దృష్టిపెట్టి అనేకమైన సంకలనాలను, సంపుటులను అన్ని ప్రక్రియలలో తీసుకువచ్చే ప్రయత్నం చేయనున్నది. వాట్సాప్,ఫేస్‌బుక్,బ్లాగ్స్ మొదలుగు సామాజిక మాధ్యమాలలో సాహితీమిత్రులకు ఇటువంటి ఈ-బుక్స్‌ను అందించగలిగిన సులువైన మార్గం.

ఈ సందర్భంగా ఇండియన్ హైకూ క్లబ్ ఆహ్వానం మేరకు రచనలు పంపిన సాహితీ మిత్రులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇండియన్ హైకూ క్లబ్ మరియు దాని అనుబంధ సంస్థలు అయిన ఆత్రేయ సాహితీ స్రవంతి, యువతరంగాలు, సిటిజన్స్ మిషన్ సంస్థల కార్యకలాపాలను తెలుసుకోడానికి www.litt.in అనే వెబ్‌సైట్‌ను చూడగలరని ఆశిస్తున్నాం.

ఇట్లు

విశాఖపట్నం,

11 జూన్ 2019.

డా॥తలతోటి పృథ్వీరాజ్

ఇండియన్ హైకూ క్లబ్ వ్యవస్థాపకులు,

హైకూ కవి, సాహితీ విమర్శకులు.

ముడులెన్నో...
కొసలు రెండే
– జీవితం!

వెన్నెల రాత్రి.
చీకటిని అలంకరించి
జాబిలి!

–డా॥తలతోటి పృథ్వీరాజ్
9963299452

జ్వలించే పూలు
చీకట్లో పూస్తున్నాయి
మిణుగురులు

నింగి ఒడిలో
ఆడుకునే పిల్లలు
గ్రహగోళాలు

-శ్రీనాగాస్త్ర
9640317108

ఎన్నాళ్ళయిందో
గళ్ళు గళ్ళుమనే శబ్ధం విని.
నాటుబండ్లు!

పయనిస్తున్న మేఘం
ఇంతలో ఏమైందో మాయం...
జీవితం!

-బి.గంగా ప్రసాద్
9290742314

సుడిగుండాలు
నదిలోనేకాదు;
మదిలోనూ!

ఎంతటి సమైక్యత
ఎక్కడెక్కడి పూలో
ఒకే హారంలో!

-జి. రంగబాబు
9440190669

మోడు
చిగురించింది
పునర్వివాహం

–పి. అమరజ్యోతి
9291444539

ఫ్యాక్టరీలలో
నడిచేది పేదల
రెక్కల యంత్రం

కాశ్మీరు పండు
రెండు దేశాల మధ్య
చేదు జ్ఞాపకం

-ఈ వేమన
7893451307

చెట్టుకొమ్మపై
ఊయలూపేదెవరో
–చంద్రబింబం.

బాల్యం మనసు
కేరింతలై విరుస్తూ
ఇంద్రధనుస్సు
–డా॥వేదుల శ్రీరామశర్మ (శిరీష)
9866050220

అస్తమిస్తున్న సూరీడు
రాగరంజితం
ఆకాశం

గాంధేయం ముసుగులో
హోదా చిహ్నం
ఖాదీ సిల్కు
-కేతవరపు రాజశ్రీ
8500121990

వానదారాలు
పచ్చగా నేసినట్టు
గడ్డిపోచలు!

గ్రాఫిక్ చిత్రం
కండ్లు తిప్పనీయవు
నీలిమేఘాలు!

–కిలపర్తి దాలినాయుడు
9491763261

వానదారలు
ఎన్ని వర్ణాలైనాయో
రంగుల ఛత్రం

చిగురు సంతకం
మేఘసందేశం
నేల పచ్చగా

-బోజంకి వెంకటరవి
9885425145

వెన్నెల కుండకు
చిల్లుపడిందేమో-
చల్లని చల్ల!.

నదిలో నాణెం వేస్తే
ఎంత పుణ్యమొచ్చిందో-
ఒడ్డున ఆకలిచావు!

-సాదనాల వేంకటస్వామినాయుడు
9440358162

కోయిల పాటై
కొమ్మపై వాలిన
వసంతం.

తన నీడలో
తానే సేదతీరుతూ
ఒంటరి చెట్టు

-గుండంపాటి విజయసారధి
9177238069

నా కళ్ళజోడు పగిలి
అక్షరానికి
గాయమయింది!

పుస్తకం నిండా
మిణుగురులే మరి
అక్షరాలేవి?

-జనాబ్ యం.డి.జడ్.ఎ.ఖాన్
9440137475

పచ్చిక మేసే
పశువుల వీపులు
కాకికి బెర్తు

వెండి తాపడం
పర్వత శ్రేణిపై
మంచువాన
–పి.వి.రమణారావు

గాయాలు తింది
రాగాలు పాడుతోంది
బొంగు వెదురు

కాలంజారినా
పరిమళం చావదు
బాల్యస్మృతులు

-బొబ్బిలి జోసెఫ్
9989261991

నేసింది గుడ్డ
అతుకుల బతుకు
అది చేనేత

బుల్లి తెరలో
కవ్వించే పాచికలు
వ్యాపారలీల
-ఎస్.ఆర్.పృథ్వి
9989223245

దాగిన నగ్నం
పొగమంచు చీరలో
శిశిరం చెట్టు

గాలివీస్తోంది
వడగళ్ళ వర్షము
పూజెట్టుకింద
-బండి ప్రసాదరావు

వెన్నెల్లో
పేదోళ్ళ ఆశల గుడిసెలు
వరికుప్పలు

పేద–గొప్ప భేదం లేకుండా
స్వాగతిస్తోంది ఎర్రతివాచీపరచి
మోదుగ చెట్టు.

–అరవింద్ ఘోష్ డబ్బీరు
7842912131

అనుబంధం.
చేజారనివ్వనిదే
మాతృత్వం!

- డా॥ తలతోటి పృథ్వీరాజ్

Publication:Indian Haiku Club, http://indianhaikuclub.blogspot.com 12 june 2019.